# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

మంగళవారం / 06.02.2024


# మాజీ డీజీపీ పై హైకోర్టు న్యాయవాది సంచలన ఆరోపణలు



* మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిపై హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ సంచలన ఆరోపణలు...
* లక్ష కోట్ల రూపాయల మేర ఆస్తులు కూడకట్టారని రుజువులతో సహా వెల్లడి...
* విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని గవర్నర్ కు, ముఖ్యమంత్రికి, డీజీపీ కి ఫిర్యాదు...

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తొలిసారి స్పందించిన కేసీఆర్

**తెలంగాణవీణ,హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు ఇంట్రెస్టింగ్‌గా మారుతున్నాయి. ప్రస్తుతం.. కేంద్రానికి రాష్ట్ర ప్రాజెక్టుల అప్పగింత, కృష్ణా గోదావరి జలాల కేటాయింపుల విషయంలో గత ప్రభుత్వానికి, ప్రస్తుత సర్కారుకు మధ్య మాటల యుద్ధం మొదలైంది. కాగా.. ఈ విషయాల్లో ప్రజల్లో నెలకొన్న అపోహలకు క్లారిటీ ఇచ్చేందుకు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేయటమే కాకుండా.. ఓపెన్ ఛాలెంజ్ కూడా విసిరిన సంగతి తెలిసిందే. అయితే.. ఎన్నికల తర్వాత అనారోగ్యంతో విశ్రాంతి తీసుకున్న గులాబీ బాస్.. ఇటీవలే బయటకు వచ్చి గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా.. సుమారు 3 నెలల తర్వాత తిరిగి తెలంగాణ భవన్‌కు చేరుకుని.. పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ అయ్యారు. అయితే.. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడినప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎన్ని ఆరోపణలు చేసినా స్పందించని కేసీఆర్.. తొలిసారిగా రేవంత్ వ్యాఖ్యలపై స్పందించారు. పార్టీలోని ముఖ్య నేతలతో పాటు.. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రజాప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ప్రధానంగా.. త్వరలో నిర్వహించబోయే కృష్ణా జలాల పరిరక్షణ సభ ఏర్పాట్లపై గులాబీ బాస్ సమీక్షించారు. ఈ క్రమంలో మాట్లాడిన కేసీఆర్.. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డికి ప్రాజెక్టులపై ఎలాంటి అవగాహన లేదని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తే జరిగే నష్టం కూడా వాళ్లకు తెలియదన్నారు. ప్రాజెక్టులపై కేంద్రం పెత్తనం వస్తే రాష్ట్రం అడుక్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.



# 17 ఎంపీ స్థానాలు బీజేపీ టార్గెట్

* హైదరాబాద్ సహా 17 ఎంపీ స్థానాలు బీజేపీ టార్గెట్
* పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరు
* అసెంబ్లీ ఎన్నికల్లో లక్షలాది భోగస్ ఓట్లు పడ్డాయి
* భారీ ఎత్తున ఓట్లు గల్లంతయ్యాయి
* హుజూరాబాద్ లోని రంగాపూర్ లో రాత్రి బస
* దేశానికి దిశ దశ చూపేది నరేంద్రమోదీ మాత్రమే
* బీజేపీలో చేరే వారికే రాజకీయ భవిష్యత్తు
* బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
* కరీంనగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతున్నారని చెప్పారు. కరీంనగర్ లోని 48వ డివిజన్ లోని బ్రాహ్మణవాడలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం 58వ డివిజన్ లో ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# కులగణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి - ఎమ్మెల్సీ కవిత

* ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
* పూర్తి స్థాయిలో రిజర్వేషన్ల అమలుకు బీసీ మేధావులు గళమెత్తాలి
* అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలి
* వరంగల్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**తెలంగాణవీణ,వరంగల్ :** రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు.వరంగల్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



# మియాపూర్ సి ఐ ప్రేమ్ కుమార్ ను సస్పెండ్ చేసిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి




**తెలంగాణవీణ,హైదరాబాద్ :** ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ మహిళపై అనుచితంగా ప్రవర్తించిన మియాపూర్ సీఐపై వేటు పడింది. సీఐ ప్రేమ్ కుమార్‌ను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సస్పెండ్ చేశారు. నాలుగు నెలల క్రితం భార్యాభర్తల 498 కేసుకు సంబంధించి మియాపూర్ ఇన్ స్పెక్టర్ ప్రేమ్ కుమార్ ను కలిసింది. ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా సీఐ దురుసుగా ప్రవర్తించాడని మహిళ సీపీకి ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదు మేరకు సీపీ అవినాష్ మహంతి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా మహిళపట్ల సీఐ అమర్యాదగా ప్రవర్తించాడని తేలింది. దీంతో సీపీ సీఐ ప్రేమ్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



* తెలంగాణ భవన్ లో కేసిఆర్ అధ్యక్షతన KRMB అంశం పై కీలక సమావేశం
* పాల్గొన్న కేటీఆర్, హరీష్ రావు, పార్టీ సీనియర్ నేతలు
* హాజరైన మహబూబ్ నగర్,ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పార్టీ ప్రజా ప్రతినిదులు

# అనూహ్యంగా ఏపీ అసెంబ్లీ వైపు దూసుకొచ్చిన సర్పంచులు



**తెలంగాణవీణ, ఏపీబ్యూరో :** సర్పంచుల ఛలో అసెంబ్లీ తరుణంలో సర్పంచులను హౌస్ అరెస్ట్చేశారు ఏపీ పోలీసులు. ఏపీ సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న సర్పంచులను అక్కడే హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.. హై అలర్ట్ ప్రకటించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సర్పంచులు డిమాండ్ల పరిష్కారం కొరకు చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. అసెంబ్లీని ముట్టడించి తమ హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని సర్పంచ్ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. కానీ కొంత మంది సర్పంచ్‌లు అసెంబ్లీ వైపు దూసుకొచ్చారు. కార్లలో అసెంబ్లీ వద్దకు సర్పంచులు చేరుకున్నారు. పోలీసుల వలయాన్ని ఛేధించుకుని ఊహించని విధంగా అసెంబ్లీ వద్దకు సర్పంచులు వచ్చేశారు. సర్పంచ్‌లు అసెంబ్లీ సమీపంలోకి వచ్చేయడంతో పోలీసులు కంగుతిన్నారు. బారికేడ్లను తోసుకుని లోపలకెళ్లే ప్రయత్నం చేశారు సర్పంచులు. ఈ క్రమంలోనే పోలీసులకు, సర్పంచులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. అక్కడికి వచ్చిన సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# ఏపీలో పవన్‌కళ్యాణ్‌తో బీజేపీకి పొత్తు ఉంది - పురంధేశ్వరి



* ఏపీలో పవన్ కళ్యాణ్‌తో బీజేపీకి పొత్తు ఉందని మరోసారి స్పష్టం చేసిన పురంధేశ్వరి
* పొత్తులు ఎలా ఉన్నా బలోపేతం కావడంపై బీజేపీ దృష్టి పెడుతుందని ఆమె వెల్లడి
* పొత్తులపై నిర్ణయం అధిష్ఠానానిదే
* జనసేనతో బంధుత్వం లేదు అని అధిష్టానం చెపితే లేనట్టే
* పవన్‌తో బంధుత్వంపై అధిష్టానం చెపితే మీకూ చెపుతా
* తమకు ఎలాంటి కన్ఫ్యూజన్ లేదన్న పురంధేశ్వరి
* సమావేశంలో నియోజకవర్గాల వారీగా జిల్లా లీగల్ సెల్ ఇంఛార్జ్‌లు

# నన్ను తిట్టాడు నేను తిట్టాను - మల్లారెడ్డి (మల్లారెడ్డి చిట్ చాట్)

* నన్ను అన్ని పార్టీల వాళ్లు పిలుస్తున్నారు.
* నేను పోవాలి కదా,వెంకటేష్ నేత పార్టీ మారడం ఆయన ఇష్టం.
* ఎన్నికల ముందు లెక్క కోసమే కాంగ్రెస్ లోకి వెంకటేష్ నేత
* కాంగ్రెస్ పార్టీకి వెళ్లిన ఆయనకు టికెట్ ఇచ్చేది లేదుగా.
* పెద్దపల్లి నుండి ఎమ్మెల్యే వెంకటస్వామి కొడుకు ఉన్నాడు.
* తిట్ల కోసమా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది
* ఇలాంటి భాష రేవంత్ రెడ్డి మాట్లాడటం మంచిది కాదు
* ప్రజలు రోడ్ల మీదకు వచ్చి తిరగబడి, నిరసన తెలపాలి
* గతంలో రేవంత్ రెడ్డి నన్ను తిట్టాడు కాబట్టి నేను తిట్టాను

